క్లుప్తంగా

ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



కూచిపూడి(మొవ్వ):దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, సేవలను సద్విని యోగం చేసుకోవాలని ఉమ్మడి కృష్ణా జిల్లాల దివ్యాంగుల బోర్డు అధ్యక్షురాలు డాక్టర్ అమ్మి రెడ్డి రజిని సూచించారు. బుధవారం మొవ్వ మండలం కూచిపూడి పంచాయతీ కార్యాల యంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సంద ర్భంగా దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న పలు కార్యక్రమాలను వివరిం చారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో, రైలుల్లో ప్రయాణించటానికి రాయతీ పాసులు, దివ్యాంగత్వాన్ని బట్టి ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు తదితర ఉప కరణాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇస్లా వత్ భవాని, సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యు కేషన్ అసిస్టెంట్ పి. ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రంగనాథరావుకి ఓయూ డాక్టరేట్



మొవ్వ: మొవ్వ మండలం అంబేడ్కర్ నగర్‌కు చెం దిన బల్లారపు రంగనాథరా వుకు హైదరాబాద్ ఉస్మా నియా యూనివర్సిటీ డాక్ట రేట్‌ని ప్రదానం చేసింది. సికింద్రాబాద్ పీజీ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఇన్ఫర్మాటిక్స్) విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ బల్లారపు రంగనాథరావు, డాక్టర్ బి.సుజాత పర్యవేక్షణలో యాస్ ఎఫీసీఎస్ట్ అండ్ సెక్యూర్డ్ డేటా స్టోరేజ్ అండ్ ఇంటిగ్రిటీ చెకింగ్ ఫర్ పబ్లిక్ క్లౌడ్స్ యూజింగ్ మోడిఫైడ్ ఎల్లిప్టిక్ కర్వ్ క్రిప్టోగ్రఫీ(ఎంఈసీసీ) అనే అంశంపై పరి శోధనకు పీహెచ్‌డీ డాక్టరేట్ లభించినట్లు రంగనాథరావు తెలిపారు.

దెబ్బతిన్న వరి, వాణిజ్య పంటలకు పరిహారం ఇవ్వాలి

పామర్రు: జిల్లాలో దెబ్బతిన్న వరి, ఇతర వాణిజ్య పంటలకు నష్ట పరిహారంగా రూ.50 వేలు ఇచ్చే విధంగా కేంద్ర కమిటీ సిఫార్సు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు కె.శివ నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎకరాకి సుమారు రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు నష్ట పరిహారం అందించేలా పామర్రు మండలంలో పర్యటిస్తున్న బృందం కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన అన్ని పంటకు వర్తింప చేయాలని బృందాన్ని కోరా మన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శీలం నారాయణరావు, మధు, కాటూరి నాగభూష ణం, ఆర్ ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా గాంధీ

గుడివాడ టౌన్: బీజేపీ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధిగా సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు సిఫారసు మేరకు రాష్ట్ర కమిటీ నియామక పత్రాన్ని అం దజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు రావడానికి కారకులైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణం, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజులకు కృతజ్ఞ తలు తెలిపారు.

దివ్యాంగులకు బహుమతుల పంపిణీ

పామర్రు: కృష్ణా జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ బాలికల పాఠ శాలలోని భవిత కేంద్రంలో బుధవారం దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వై.రామకృష్ణ పాల్గొన్నారు. ఆయన మాట్లా డుతూ దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముం దుకు సాగాలని తెలిపారు. వైకల్యాన్ని అధిగ మించే విధంగా కేంద్రంలో ఇస్తున్న శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పలు పోటీలను నిర్వహిం చి విజేతలైన వారికి బహుమతులను అందజే శారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎంఈ వో-2 పద్మవాణి, పాఠశాల హెచ్‌ఎం కె.లక్ష్మీకు మారి, ఉపాధ్యాయులు కె.రాజ్యలక్ష్మి, మాన వత కార్యదర్శి వెంకటనారాయణ, భవిత కేం ద్రం ఉపాధ్యాయులు కె. మరియన్న, ఎం.కోటే శ్వరరావు, దివ్యాంగులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కైకలూరు: మండలంలోని ఆచవరం సొసైటీ వద్ద ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో కై కలూరు బ్రాంచి మేనేజర్ సోస్త్రరాజు, సూపర్‌వైజర్ సాయికృష్ణ పాల్గొని మాట్లాడారు. సదస్సులో బిల్లపాడుకు చెందిన వీరయ్య కళాజాతా బృం ద సభ్యులు, కేంద్ర సహకార బ్యాంకు పథకా లను వివరించారు. స్థానిక సొసైటీ అధ్యక్షుడు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు



వీరంకిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఎంపీపీ



నిడుమోలులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి



మూలలంకలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, నాయకులు

- ఎమ్మెల్యేలు కైలే, డీఎన్నార్
- ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

పమిడిముక్కల: ఎన్నికల వాగ్దానాలు 99 శాతం అమలు చేశామని, సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే సేవలందుతున్నాయని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలియజేశారు. వీరంకిలో బుధవారం జరిగిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే', పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఎంపీపీ కాసాని వేద సుప్రజతో కలిసి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్క రించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. క్రిస్మస్ సందర్భంగా పాస్టర్లకు దుస్తులు అం దజేశారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.23.85 కోట్లతో గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేసినట్లు వివరిం చారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఈవోఆర్డీ వెంకటేశ్వర రావు, ఎంపీపీ కాసాని వేద సుప్రజ, సర్పంచ్‌లు కాసాని నాగేశ్వరమ్మ, హిదయతుల్లా, వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, ఉపసర్పంచ్ రామకృష్ణ, పార్టీ నాయకులు పరసా శ్రీను, నజీర్, రాము, కోటంరాజు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం

కైకలూరు: కైకలూరు–2 సచివాలయం పరిధిలో బుధ వారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావా లంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్ ముఖ్యఅతి థిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక న్యాయం ఒక్క జగన్‌తోనే సాధ్యం అన్నారు. ఈ సచివాలయం పరి ధిలో రూ.19.10 కోట్లతో అభివృద్ధి పరిచి నడిపిస్తున్న జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగరవేశారు. ఎంపీపీ అడవి వెంకటకృష్ణ మోహన్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడుచెరుకువాడ బలరామరాజు పాల్గొ న్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం బుధవారం కొనసాగింది. స్థానిక 13వ వార్డు బాపూజీ నగర్ సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన 2,990 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.7 కోట్ల 64 లక్షల 82 వేల 613, 1,579 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.5 కోట్ల 39 లక్షల 26 వేల 604, మొత్తం రూ.13 కోట్ల 4 లక్షల 9 వేల 217 లబ్ధి చేకూర్చారన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయ కులు దుక్కిపాటి శశిభూషణ్, వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, కృష్ణమోహన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నిడుమోలు(మొవ్వ): మండలంలోని నిడుమోలు సచి వాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామం లో రూ.21 కోట్ల 69 లక్షలు నగదు ప్రత్యక్ష, పరోక్ష బదీల రూపంలో అందించినట్లు వివరించే బోర్డుని, పార్టీ జెండాను జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి ఆవిష్కరించారు. ఎంపీపీ కొండేటి ఇందిర, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కొమర వోలు అంజలి, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.



పెనుమాకలంకలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పెద్దిరెడ్డి తదితరులు

మళ్లీ జగన్ సీఎం అయితే స్వర్ణాంధ్ర

మండవల్లి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమం త్రి అయితేనే రాష్ట్రం స్వర్ణాంధ్రగా మారుతుందని ఎం పీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) అన్నారు. మండలంలోని పెనుమాకలంకలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని బుధవారం నిర్వ హించారు. పెనుమాకలంక, నందిగామలంక సర్పం చ్‌లు ముంగర నాగరాజు, నేతల నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు మోరు వెంకటరమణ, ఈఓపీఆర్డీ బి.ఆనంద్ బాబు, కార్యదర్శి కే ప్రభాకరరావు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు చిరునామా వైఎస్ జగన్

కలిదిండి:మండలంలోని మూలలంక సచివాలయం పరిధిలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఎంపీపీ చందన ఉమామ హేశ్వరరావు పథకాల బోర్డును, జెండాను ఎగు రవేశారు. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తిరుమాని రమేష్, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారా యణ, మూలలంక సర్పంచ్ మహాదేవ్ విజయ బాబు, రావాడి బాలు, లక్ష్మణరావు, పాము రవికు మార్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పురుషోత్తం

గుడివాడ టౌన్: వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అద్దేపల్లి పురుషోత్తం నియమితుల య్యారు. గుడివాడ నియోజక వర్గానికి చెందిన పురు షోత్తంను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్దా ర్థరెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా పురుషోత్తం మాట్లాడుతూ తనకు ఈ పదవి రావ డానికి కృషిచేసిన ఎమ్మెల్యే కొడాలి నానికి రుణపడి ఉంటానన్నారు. పురుషోత్తం నియామకం పట్ల పలు వురు వైఎస్సార్ సీపీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు.



ఎమ్మెల్యే కొడాలి నాని, బైరెడ్డి సిద్దార్థ రెడ్డిలతో అద్దేపల్లి పురుషోత్తం

కొనసాగుతున్న పోస్టల్ ఉద్యోగుల సమ్మె

గుడివాడ టౌన్: తమ న్యాయమైన సమస్యలు పరిష్క రించాలని కోరుతూ ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ మరియు నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరవధిక సమ్మె బుధవారం కూడా కొన సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలకు సానుకూలంగా స్పందించే వరకు సమ్మె విమించేదే లేదన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌లు 8 గంటలు పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు డాక్ సేవక్స్‌కు కల్పించాలని, సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు సర్వీసును బట్టి అద నపు ఇంక్రిమెంట్లు మంజూరు, గ్రాట్యూటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలకు పెంపు, కుటుంబ సభ్యు లకు వైద్య వసతులు తదితర డిమాండ్లు పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సీపీ రెడ్డి, బీవీ శ్రీనివాస్, యూనియన్ డివిజన్ సెక్రటరి జి.సురేష్, అధ్యక్షుడు సీహెచ్‌వీ ప్రసాదు, కోశాధికారి ఇ.రత్నారావు, సభ్యులు చలపతి కుమార్, జి.లాజరు, నారాయణ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'గోరుముద్ద' తనిఖీ

కలిదిండి: మండలంలోని పలు అంగన్వాడీ కేం ద్రాల్లో, పాఠశాలలను ఎంఈవో పి.ప్రభాకర్‌రావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశల ప్రకారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలో విద్యార్థులకు జగనన్న గోరుముద్ద నిర్వహణ తీరుపై తనిఖీలు నిర్వహించామన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం



ముదినేపల్లిరూరల్: మానవాళి మనుగడకు ఏసు క్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరించాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. వైవాక హెవిన్లీఫైర్ మినిస్ట్రీస్ ప్రార్థనా మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రేమ, దయ, అహింస వంటి మార్గాలను అనుస రించాలని క్రీస్తు బోధించారన్నారు. పలువురు పాస్టర్లు,విశ్వాసులుఈవేడుకల్లో పాల్గొనగా గుమ్మడి అశోక్ ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు.

అక్రమ రవాణాను అరికట్టాలి

పెదపారుపూడి: మనుషుల అక్రమ రవాణాను అరి కట్టడం అందరి బాధ్యతని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ అసిస్టెంట్ క్లో ఆర్డినేటర్ శ్రావ్యశృతి, వెలుగు ఏపీఎం వసంతరావులు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా శ్రావ్యశృతి, వసంతరావు మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది ప్రపంచంతో అతి పెద్ద నేర మన్నారు. సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్మటం జరుగుతోందన్నారు. రవాణా, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో వేల మందిని కాపాడి పునరావాసం కల్పించటం జరి గిందన్నారు. 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదిం చాలన్నారు. వెలుగు సీసీలు చిట్టిబాబు, లూర్థు మేరి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రావ్యశృతి, ఏపీఎం వసంతరావు

ట్రై సైకిల్ అందజేత

పామర్రు: స్థానిక అరండాల్‌పేటలో గొంగాడి పెద్ది రాజులు ప్రమాదానికి గురై తుంటి నడుము జారి పోయి నడిచే పరిస్థితి లేదు. ఈ విషయాన్ని మచిలీ పట్నానికి చెందిన మానవ హక్కుల సంరక్ష కుల ఐక్యసమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ అమ్మిరెడ్డి రజని దృష్టికి తెలియజేశారు. ఆమె ఈ విషయాన్ని కృష్ణా జిల్లా దివ్యాంగుల శాఖ ఏడీ వి.కామరాజు కు వివరించారు. స్పందించిన ఏడీ వీల్ చైర్, ట్రైసైకిల్ లను బుధవారం అందజేశా. దివ్యాంగుల శాఖ కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేందుకు ఐక్యంగా పనిచేద్దాం

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: తుపాను వలన జరిగిన నష్టాన్ని తొలగించి రైతుల కళ్లలో ఆనందాన్ని చూసేందుకు అందరం కలిసి కట్టుగా పని చేద్దామని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మిచాంగ్ తుపాను కారణం గా నష్ట పోయిన ప్రతి రైతుని ఆదుకుంటామని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గం లోని అన్ని మండలాల తహసీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులకు బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో 80 శాతం నూర్చిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. తుపాను కారణంగా పడిపోయిన, తడిసి పోయిన వరి పనల నష్టాన్ని అంచనా వేసేం దుకు వ్యవసాయశాఖ అధికారులు పొలాల్లో పర్యటిం చి నష్టాన్ని నమోదు చేస్తున్నారని, ఇది సత్వరమే పూర్తి అయ్యే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎవరూ నష్ట పోకూడదనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పటి కప్పుడు అధికారులతో సమావేశమవుతూ తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు వీవీ భరత్‌రెడ్డి, నాగభూషణం, సత్య నారాయణ, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కారం

కలిదిండి: ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎ న్నార్) చొరవతో స్థానిక 1వ వార్డులో ఉన్న డ్రెయినేజీ సమస్య పరిష్కారమైంది. ఎమ్మెల్యే డీఎన్నార్ బుధ వారం నాయకులు, అధికారులతో చర్చించి డ్రెయినేజీ సమస్యకు మార్గం చూపారు. ఈ సందర్భంగా ఎం పీపీ చందన ఉమామహేశ్వరరావు, సర్పంచ్ మసిము క్కుల మారుతీ ప్రసన్న, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుప రామారావు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



అధికారులకు డ్రెయినేజీ సమస్యపై సూచనలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

రేపటి నుంచి 'ఆడుదాం ఆంధ్రా' క్రీడలు

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం లో ఈనెల 15వ తేదీ నుంచి అన్ని సచివాలయాల్లో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఈనెల 15 నుంచి జనవరి 1వ తేదీ వరకు సచివాలయ స్థాయిలో, జనవరి 2వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మండల స్థాయిలో, జనవరి 16 నుంచి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో క్రీడలు జరుగుతాయన్నారు. నందివాడ జిల్లా పరి షత్ హైస్కూల్‌లో మండల స్థాయి పోటీలు నిర్వహి స్తారని ఆయన పేర్కొన్నారు. గ్రామ వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, వ్యాయామ ఉపాధ్యా యులు క్రీడలు విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

ఆడుదాం ఆంధ్రా కిట్ల పంపిణీ

తోట్లవల్లూరు: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి తెలి యజేశారు. మండలంలోని పెనమకూరు జెడ్పీ పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా కిట్ల పంపిణీ బుధ వారం జరిగింది. మండల వ్యాప్తంగా గ్రామ సచివా లయ కార్యదర్శులకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మిం టన్, కబడ్డీ, ఖోఖో క్రీడా వస్తువులను వారు అంద జేశారు. ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, వైస్ ఎంపీపీ మెల్లంపల్లి వెంకటేశ్వర రావు, సర్పంచ్ నందేటి గంగాభవాని, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుభాష్ కుమార్, గ్రేడ్–5 కార్యదర్శి వీరబాబు పాల్గొన్నారు.



పెనమకూరులో కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి

కుళాయిల కనెక్షన్ల మంజూరుకు కృషి

కైకలూరు: అతి త్వరలో తాగునీటి కుళాయిల కనెక్ష న్లను మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నామని ఎం పీపీ అడవి వెంకట కృష్ణమోహన్ తెలిపారు. మం డలంలోని ఆచవరం పంచాయతీ పరిధిలోని ఆనం దరావు పేటలో కుళాయిల కనెక్షన్ల మంజూరుపై ఆయన అధికారులతో కలసి అంచనాలు తయారు చేయించారు. ఎంపీపీ హామీ ఇవ్వడంతో గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డ బ్ల్యూఎస్ ఏఈ నాగబాబు, సెక్రటరీ కిరణ్, మాజీ సర్పంచ్ దండే సైమన్, తోట మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అశ్రునయనాలతో వీడ్కోలు

ముదినేపల్లి రూరల్: అప్పుల బాధతో ఆత్మహత్య చేసు కున్న దంపతులకు గ్రామస్తులు, బంధువులు అశ్రున యనాలతో బుధవారం వీడ్కోలు పలికారు. మండలం లోని పెదగొన్నూరు శివారు విశ్వనాద్రిపాలెంకు చెం దిన పరసా నాగబాబు, అనూష దంపతులు అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకుని మంగళవారం ఆత్మహత్య చేసుకున్న సంఘటన విధితమే. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపాన్ని తెలియజేశారు. అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. నాగబాబు రొయ్యల సాగులో నష్టాలు వచ్చినప్పటికీ ఎప్పుడూ అధైర్యపడ లేదని, ఊహించని విధంగా ఆత్మహత్య పాల్పడడం కలచివేసినట్లు పలువురు పేర్కొన్నారు.

నష్టపరిహారం అందించేందుకు చర్యలు



పమిడిముక్కల:రంగు మారిన,పాడైపోయిన ధా న్యాన్ని ఆర్బీకేల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా వనరుల కేంద్రం డీడీఏ జ్యోతి రమణి తెలిపారు. తుపాను వల్ల దెబ్బతిన్న పం టలను పరిశీలించేందుకు జిల్లా వనరుల కేంద్రం అధికారులు బుధ వారం మంటాడ, తాడంకి గ్రామాల్లో పర్యటించారు. నేలవాలిన, పనలపై ఉన్న వరిపంటను పరిశీలించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకూ నష్టపరిహారం అందించాలని తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి అధికారులకు సూచించారు. ఏడీఏ శ్రీనివాస్, ఏవో పద్మజారాణి, ఎంఏవో గణేష్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ఓటింగ్ యంత్రాలపై అవగాహన

పామర్రు: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని పామర్రు నియోజకవర్గ ఎలక్టోరల్ అధికారి సాహిద్ బాబు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యా లయంలో అన్ని పార్టీల నాయకులతో అవగాహన కార్య క్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎల క్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఏవిధంగా ఓటింగ్ చేయాలి అనే అంశాలను వివరించాలని అన్నారు. స్వచ్ఛ మైన ఓటర్ల జాబితా ప్రచురణకు రాజకీయ పార్టీలు సహ కరించాలని కోరారు. జనవరి 5వ తేదీ నాటికి తుది జాబితా ప్రచురణ జరుగుతుందన్నారు. పార్టీల నాయకులు ఆరే పల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఈడే ఘంటేశ్వర రావు, టీ సాంబశివరావు, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి



కైకలూరు: విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అలవర్చుకుం టే విద్యార్థులు ఎంతో ఉన్నతస్థితికి చేరుకుంటారని టౌన్ సీఐ ఆకులు రఘు అన్నారు. అమరవీరుల సంస్మరణ దినో త్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాసరచన, ఉపన్యాసాల పోటీల్లో విజేతలకు బుధవారం ఆయన బహుమతులను అందజేశారు. వ్యాసరచన, ఉప న్యాసాల పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యా ర్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అం దజేశారు. వ్యాసరచనలో బి.దీపిక, ఏ.అంకిత, ఉపన్యాసం లో పి.మనీషా రేఖ, ఆర్.లలిత, బి.గౌతమ్ రెండు పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచాడు. కార్యక్రమంలో

సంక్షిప్త వార్తలు

జీఎంఎస్‌కేలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్రపుడెక్క పనులు పూర్తి

మండవల్లి: మండలంలోని పెరికెగూడెం చినకొమ్మిలేరులో తూడు, గుర్రపుడెక్క పనులు పూర్తి చేశారు. మొత్తం మూడు కిలోమీటర్ల మేర తూడు, గుర్రపుడెక్క, ఇతర గడ్డిజాతి మొక్కల తొలగింపు పనులు చేశారు. కొంతమేర ఉపాధి కూలీలతోను, మరికొంత దూరం మందును పిచికారీ చేసి పనులు పూర్తి చేశారు. పనులు తొలగింపు వల్ల పెరికెగూడెంలో రైతులకు డ్రెయినేజీ సమస్య తీరిం దని వైఎస్సార్ సీపీ నాయకులు పెరుమాళ్ల సత్యనారా యణ, మాజీ ఎంపీటీసీ పెరుమాళ్ల పెద వెంకటేశ్వరరెడ్డి బుధవారం తెలిపారు.

జగనన్న కాలనీలో పైపులైన్ పనులు

మండవల్లి: మండలంలోని పెరికెగూడెం జగనన్న కాల నీలో 300 కుళాయి పైపులైన్ కనెక్షన్లు ఉన్నాయి. గ్రామం లో మరో 100 కనెక్షన్లు కలిపి మొత్తం 400 మందికి పైపుల ద్వారా తాగునీటిని జల్‌జీవన్‌మిషన్ ద్వారా అంద జేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.40 లక్షలు పెరికెగూడెం గ్రామానికి మంజూరైనట్లు సర్పంచ్ పెరుమాళ్ల పద్మ బుధవారం చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పెరుమాళ్ల సత్యనా రాయణ పాల్గొన్నారు.

మెనూ సక్రమంగా అమలుచేయాలి

ముదినేపల్లి రూరల్: విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి మెనూ సక్రమంగా అమలు చేయాలని ఎం ఈఓ కే నరేష్‌కుమార్ అన్నారు. మండలంలోని వడాలి జెడ్పీహైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని, ఎస్ఏ–1 పరీక్షల నిర్వహణను బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నూరు శాతం విద్యార్థులు భోజనం చేసేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠ శాల రికార్డులను తనిఖీ చేశారు. ఇన్‌చార్జి ప్రధానోపా ధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు పాఠశాల ప్రగతిని వివరించారు.

గ్రామీణ వైద్యులకు ముగిసిన శిక్షణ

తోట్లవల్లూరు: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన గ్రామీణ వైద్యులకు జరుగుతున్న ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. స్థానిక గౌడ కల్యాణ మండపంలో గత మూడు రోజుల నుంచి జరుగు తున్న శిక్షణ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు. డాక్టర్ వీరేంద్రనాథ్ వివిధ అంశాలపై గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పించారు. శిక్షణ కో ఆర్డినేటర్ వంగర శేషగిరిరావు, ఉయ్యూరు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తమ్మన ఉమామహేశ్వరరావు, కోదాటి ఏసునాథ్, వల్లభాపురపు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

గుడివాడ టౌన్: శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు నాలి బాలాజీ యాదవ్ స్థానిక కాకర్లవీధి లోని ఓల్డ్ టౌన్–2 మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు మైక్‌సెట్ వితరణగా బుధవారం అందజేశారు. ఎంఈవో విజయ్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రయోజ నాలు కల్పించే ఈ విధమైన కార్యక్రమాలకు దాతలు ముం దుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ–2 బాలాజి, పాఠశాల హెచ్‌ఎం నాగమణి, యాదవ సేవాసంఘం నాయకులు పుట్టి హరికుమార్, గొరిపర్తి సతీష్‌కుమార్, బొగ్గారపు తిరుపతయ్య, వైవీ కృష్ణా రావు, కె.హరిబాబు, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కై కలూరు కెనరా బ్యాంకు మేనేజర్ జీకే విశాలాక్షి, సిబ్బంది బుధవారం రూ.38,400 విలువైన మైక్ సెట్‌ను బహూకరిం చారు. బ్యాంకు మేనేజర్ విశాలాక్షి విద్యార్థులు ఉన్నత శిఖ రాలు అధిరోహించటానికి కావాల్సిన సలహాలు, సూచనలు అందజేశారు. బ్యాంక్ మేనేజర్‌కు ప్రధానోపా ధ్యాయుడు పీవీఎస్ఎస్‌జీ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.